TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 51 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.14.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మెట్ పల్లి కురుమ సంఘం కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 13: మెట్ పల్లి పట్టణ కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగింది మెట్పల్లి పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గా కోరే రమేష్ ఉపాధ్యక్షులుగా కోట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా కోట సురేష్ సహాయ కార్యదర్శిగా కోరే మధు కోశాధికారి గా కోట కుమార్ కార్యవర్గ సభ్యులుగా సిరా మల్లేశం ముద్దుల చంద్రశేఖర్ కోట ప్రభాత్ గడ్డం మల్లేష్ మెకానిక్ ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించినామని ఎన్నికల అధికారులు కోట దేవయ్య. కోట శ్రావణ్.ముద్దుల చంద్రశేఖర్. కోరే నాగేష్.లు తెలిపారు.ఎన్నికైన వారిని సంఘ సభ్యులు శాలువాల పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అభినందించారు తమను ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోట నడిపి సాయన్న,గడ్డం మల్లేష్, కోట చిన్న నరసింహులు,కోరే గంగాధర్,మహేష్,నరేష్ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి కోర్టులో జాతీయ లోక్ అదాలత్.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 13: కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏసీబీ మెట్పల్లి కోరుట్ల తండ్రియల్ బ్రాంచ్ బ్యాంకులలో ఋణ గ్రహీతలు 12 మంది కొంతకాలంగా బకాయిలు చెల్లించకపోవడంతో నోటీసులు కోర్టు ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రుణ గ్రహీతలు బ్యాంకు అధికారులతో సెటిల్మెంట్ జరిగింది.ఈ సెటిల్మెంట్లు భాగంగా 11 లక్షల పదివేల 135 గాను 3 లక్షల 86 వేల 250 రూపాయలు సెటిల్మెంట్ జరిగింది లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులకు అడ్వకేట్ గడ్డం శంకర్ రెడ్డి జిల్లా వెంకటేశ్వర్లు ద్వారా రుణ గ్రహీతలు సెటిల్మెంట్ బకాయిలు చెల్లించడం జరిగింది. అనంతరం లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జడ్జి నాగేశ్వరరావు బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ బడుగు బలహీన వారికి బ్యాంకు రుణాలు ఇచ్చి అండగా నిలబడాలని వారితో హెూదాగా ప్రవర్తించి మంచి సర్వీస్ ఇవ్వాలని మొండి బకాయిలు లో లోక్ అదాలత్ ద్వారా ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకొని బ్యాంకులో తమ మొండిబకాయలు తగ్గించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు శ్రీనివాస్, సందీప్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిప్పర రాజేష్ పుట్టినరోజువేడుకలు.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 13: పట్టణ పదిహేనవ వార్డు ఇంచార్జ పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభూషణం,పోతు సత్యనారాయణ, నారాయణ,జట్టి లక్ష్మణ్, కంబ సురేష్,మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చుక్కనీటినీ వదలొద్దు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నికర, మిగులు, వరద జలాలు ఏదైనా సరే కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాలో చుక్కబొట్టును కూడా వదులకుండా సాధించి తీరాలనీ, తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునే ందుకు కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని న్యాయనిపుణులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. విచారణకు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వయంగా హాజరవుతారని తెలిపారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంట్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. అందులో మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్. వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ చైర్మెన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనా థ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యద ర్శి మాణిక్‌రాజ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

904 టీఎంసీల కోసం పట్టుబట్టండి

ఇంతకాలం కష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్‌కు సమర్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందన్నా రు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకూ కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తి ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ప్రస్తావించారు. గత సీఎం కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందనే విషయాన్ని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణాపై తలపెట్టిన పాలమూరు ఎత్తిపోతల నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టి నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందనీ, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మళ్లింపులపై వాదించండి శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తున్నదనీ, ఇతర బేసిన్లకు తరలించుకుపోతున్నదని ఎత్తిచూపారు.

## ఫోర్జరీ సంతకాలతో నకిలీ షూరిటీలు తయారు చేసిన కేసులో 8 మంది నిందితులు అరెస్ట్.

నకిలీ షురూటీ లో ప్రభుత్వ అధికారి సంతకాలు ఫోర్జరీ చేసి డాక్యుమెంట్ల సృష్టించి వాటిని నిజమైనవని కోర్టులో సబ్మిట్ చేసిన నిందితులు.

నకిలీ షూరిటీ లను ఉపయోగించిన, లబ్ధి పొందిన,బ్రోకరిజం చేసిన 17 మంది పై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

నకిలీ డాక్యుమెంట్లతో కోర్టును సైతం మోసం చేసిన నిందితులు.

నకిలీ షూరిటీ లను ఉపయోగించి కోర్టు ద్వారా కొందరు నిందితుల కు బెయిల్ మరియు వాహనాలు, సెల్ ఫోన్లు రిలీజ్

ప్రభుత్వ అధికారులు అపరిచితులకు, నేరస్తులకు షూరిటీలను ఇచ్చే ముందు జాగ్రత్తలు పాటించాలి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పోలీస్ అధికారి అఖిల్ మహజాన్ పక్కన డిఎస్పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నిందితులు: A1) కాటిపెల్లి అభిలాష్ రెడ్డి, సూరి బాబు, తలమడుగు మండలంలోని కొతూర్ గ్రామం, అదిలాబాద్. (అరెస్ట్) A2) సయ్యద్ ఇర్ఫాన్, స/o సయ్యద్ మహబూబ్, (24) , నివాసం: ఖుర్షిద్‌నగర్ కాలనీ, అదిలాబాద్. (అరెస్ట్) A3) గంటి సత్తా్ను, స/o సత్తా్ను,( 55) సంవత్సరాలు, కులం: మాలా, నివాసం: కొతూర్ గ్రామం, తలమడుగు మండలం, అదిలాబాద్. (అరెస్ట్) A4) మద్దెల అశోక్, స/o నడిపి రాములు,( 33) నివాసం: కొతూర్ గ్రామం, తలమడుగు మండలం, అదిలాబాద్. (అరెస్ట్) A5) రామిరెడ్డి ఏ ప్రమేశ్ రెడ్డి, నివాసం: కొతూర్ గ్రామం (అరెస్ట్) A6) గడుగు సురేష్, నివాసం: కొతూర్ గ్రామం (పరారీ) A7) ఉల్లెంగలువ భూమన్న, నివాసం: కొతూర్ గ్రామం (పరారీ) A8) బోర్కర్ రాజు, నివాసం: కొతూర్ గ్రామం (పరారీ) A9) కోకటాయ్ అశోక్, నివాసం: కొతూర్ గ్రామం (అరెస్ట్) A10) బోర్కర్ శ్రీనివాస్, నివాసం: కొతూర్ గ్రామం (పరారీ) A11) సద్దాం, నివాసం: మహాలక్ష్మివాడ, అదిలాబాద్ (పరారీ) A12) షాహీద్, నివాసం: క్రాంతినగర్, అదిలాబాద్.(అరెస్ట్) A13) ముషీర్, నివాసం: ఖుర్షిద్‌నగర్, అదిలాబాద్ (పరారీ) A14) షాహీల్, నివాసం: క్రాంతినగర్, అదిలాబాద్ (పరారీ) A15) ఖలీమ్, నివాసం: వడ్డర కాలనీ, అదిలాబాద్ (పరారీ) A16) జంటి, నివాసం: రణదివినగర్, అదిలాబాద్ (పరారీ) A17) ఎండి అమీర్ స/o ఎండి ఇక్బాల్, శాంతినగర్(అరెస్ట్). తాలమడుగు మండలం కోత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గీరవేని రాహుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదిలాబాద్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 498/ 2025, U/Sec 318(4), 335, 337, 338, 336(2), 340, 257 r/w 3(5) BNS కింద కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు వివరాల ప్రకారం అభిలాష్ రెడ్డి (కారోబార్), సయ్యద్ ఇర్ఫాన్ (బ్రోకర్) అనే వ్యక్తులు పంచాయతీ కార్యదర్శి సంతకాలను నకిలీగా సృష్టించి, నకిలీ గృహ విలువ పత్రాలు, పన్ను రసీదులు తయారు చేసి కోర్టులో నేరస్తులకు బెయిల్ కోసం, కోర్టు నుండి జప్తు చేయబడిన ప్రాపర్టీల రిలీజ్ కోసం స్యూరిటీ పత్రాలుగా సమర్పించినట్లు తేలింది. ఈ చర్యలో గంటి సత్తెన్న, మద్దెల అశోక్ ల పేర్లను ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ సంఘటనపై శనివారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు ముఖ్య అధికారి అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారు స్పందిస్తూ ప్రభుత్వ పత్రాలను నకిలీ చేయడం, కోర్టును తప్పుదారి పట్టించే చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ గారు పత్రాలను నకిలీ చేసే వారు, వాటిని ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే వారు ఎవరైనా కఠినమైన శిక్షలకు గురవుతారని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి నకిలీ పనులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు నందు బ్రోకరు, కారోబార్ ఇద్దరు కలిసి వారి లబ్ధి స్వలాభం కై నకిలీ షూరిటీ పత్రాలను పంచాయతీ సెక్రటరీ పేరుపై తీసుకొని వాటిని ఉపయోగించి కోర్టు నందు నిందితులకు షూరిటీలుగా ఇచ్చి, కోర్టు ఉత్తర్వుల ద్వారా జైలు నుండి బయటకు రావడం లాంటి చర్యలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కోర్ట్ నందు పంచాయతీ సెక్రెటరీ ధ్రువీకరించినట్టుగా ఉండేటువంటి నకిలీ ఆస్తి పత్రాలను షూరిటీలుగా చూపిస్తూ, వాహనాలను సెల్ఫోన్లను కొన్ని ప్రాపర్టీలను రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు సూచనలు ఏమనగా తెలియని వారికి, పెద్ద పెద్ద నేరాలు చేసే వారికి, బ్రోకర్ల ద్వారా వచ్చే వారికి షూరిటీలు ఇచ్చి మోసపోకుండా ఉండాలని, మీరూ షురూటి ఇచిన నిందితులు పారిపోయినట్లయితే మీనుండి డబ్బులను, ఆస్తిపత్రాలను జప్తు చేయబడుతుందని, కట్టని యెడల ఆస్తుల స్వాధీనం లేదా చట్ట పరమైన చర్యలు ఉంటాయి. సూచనలు ఇచ్చారు. ఈ ఘటన నందు నకిలీ షూరిటీ ల ద్వారా లబ్ధి పొందిన నిందితులపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు నరసింహ రెడ్డి మృతి చెందడం బాధాకరం, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఏనుగు కృష్ణారెడ్డి కుమారుడు నరసింహ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఇంటికెళ్ళి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు తెలిపారు ఆయన వెంట ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, సీనియర్ నాయకులు ఇచ్చోడ పాక్స్ వైస్ చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొత్తూరి లక్ష్మణ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ జాహిద్ మొహియుద్దీన్, కుర్మే మహేందర్, సీనియర్ నాయకులు మహబూబ్, హుస్సేన్, సాదిక్, బొజ్జా సాయన్న, విఠల్, దేవన్న, రమేష్, గణేష్, యండి సద్దాం, సయ్యద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

## ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ వంజరి సంఘ సభ్యులు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ మా సంఘానికి కమ్యూనిటీ హాల్ మరియు బోర్ కు నిధులు మంజూరు చేయండి – బోథ్ వంజరి సంఘ సభ్యులు తప్పకుండా నిధులు మంజూరు చేస్తా, ఇప్పుడు బోర్ వేయిస్తున్నా – ఆడే గజేందర్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ పట్టణ వంజరి సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్, బోర్ వేయాలని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ ముందుగా బోర్ వేయిస్తానని ,తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అని ఏ సమస్య ఉన్న తనకు తెలుపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వంజరి సంఘం అధ్యక్షులు కర్పె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దొనగిరి రాజు, కరిపే మల్లేష్ కోశాధికారి దొనగిరి చరణ్, ఉపాధ్యక్షులు కానుకంటి రమేష్, గౌరవ అధ్యక్షులు నామెడ శేఖర్, వినోద్ నారాయణ రవి, సంతోష్ రామ్, చందర్ దత్రిక చిట్టమ్మ, శ్రీలత భాగ్యలక్ష్మి వనిత మల్లేష్ విజయ్ రమేష్ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ తో కంది భేటీ ఆదిలాబాద్ సమస్యలపై సీఎంకు వినతులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి శనివారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. జూబ్లిహిల్స్ లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఆదిలాబాద్ అభివృద్ధిపై తనకు ప్రత్యేక విజన్ ఉందని, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యపరంగా అన్నిరంగాల్లో ఆదిలాబాద్ ను ముందుకు తీసుకెళ్ళే విజన్ డాక్యుమెంట్ త్వరలో ప్రకటిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశించారు. సిసిఐతో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. త్వరలో తాను ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తానని సీఎం తెలిపారు

# కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు.

అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి (DSCDO)గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వల్లే ప్రజల అవస్థలు : శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం రెండేళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాల పాపాల వల్లే ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ నాయకత్వాన్ని సమర్థించేలా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. బేలా మండలంలోని మసాలా (కే), దుబ్బా గూడ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ లో చేరారు. ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ని ఆశీర్వదించిన మాదిరిగానే రానున్న ఎన్నికల్లో సైతం బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులకు మద్దతు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూస్తే గ్రామాల్లో కనీసం బల్బులు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు అష్ట సుభాష్. పోతరాజు రమేష్. దినేష్ రాము తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా ఆహ్వానం ఇస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

# ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని సన్మానిస్తున్న డాక్టర్ రంజిత్ కుమార్ జాదవ్



నూతన హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తున్న ఆత్రం సుగుణక్క బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని రామనగర్‌లో ఏర్పాటు చేసిన ఏ.ఆర్.కె హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆడే గజేందర్ లతో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రి ప్రారంభమవడం సంతోషకరమని తెలిపారు. సాధారణ చికిత్సలతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో క్రిటికల్ కేర్, ట్రామా, లాపరోస్కోపిక్, లేజర్ మరియు అధునాతన గాయాల చికిత్స కేంద్రం అందుబాటులో ఉండడం ఆదిలాబాద్ ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు.డా. రంజీత్ కుమార్ జాధవ్,డా. అశ్విని రాథోడ్ అద్వర్యంలో ప్రారంభమైన ఈ ఆసుపత్రి ప్రజలకు 24 గంటల వైద్యసేవలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, పలువురు వైద్యులు, రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన కేంద్రన్ని సందర్శించి కంది శ్రీనివాస రెడ్డి తండ్రి కంది కిష్టా రెడ్డి



అన్నదానం చేస్తున్న కంది కృష్ణారెడ్డి



నిత్యా అన్నదానం సందర్భంగా ప్రజల్ని అడిగి తెలుసుకుంటున్న కంది కృష్ణారెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజా సేవాభవన్ లో గత మూడున్నరేళ్ళుగా నిరంతరాయంగా కొన సాగుతున్న నిత్యాన్న దాన కేంద్రాన్ని కంది శ్రీనివాస రెడ్డి తండ్రి కంది కిష్టా రెడ్డి శనివారం సందర్శించారు. కేంద్రానికి ఆకలి తీర్చుకోవడానికి వచ్చిన అందరికి నమస్కరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఎలా ఉన్నారంటూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. వచ్చిన వారికి ఆయన స్వయంగా వడ్డన చేస్తూ కడుపు నిండా భోజనం చేయాలని కోరారు.

# ఏ ఆర్ కే హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్



రిబ్బెన కట్ చేస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంపీ నగేష్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ అనిల్ జాదవ్



రిబ్బన్ కట్ చేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



ఏ ఆర్ కే హాస్పిటల్ ప్రారంభం కార్యక్రమంలో హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోథ్ మండలంలోని కంటేగావ్ గ్రామానికి చెందిన డా. రంజిత్ జాదవ్ ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్ కాలనిలో నూతనంగా ప్రారంభిస్తున్న ఏ ఆర్ కే హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ గోడం నగేష్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ . రాథోడ్ ప్రకాష్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ మరియు ఐటీడీఏ ఈ ఈ తానాజీ సన్మానించారు ఈ కార్యక్రమంలో డిసిబి బి చైర్మన్ రెడ్డి భోజ రెడ్డి డి సి బి డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, రూప్చంద్, శ్రీధర్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, కెమ శ్రీకాంత్ ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి పాటు తదితరులు ఉన్నారు 73404:



రిబ్బన కట్ చేస్తున్న రాథోడ్ ప్రకాష్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్

## జైనథ్ గ్రామస్తులు బిజెపి పార్టీలో చేరిక గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి :ఎమ్మెల్యే



అమృత్ తెలంగాణ జైనథ్ మండల్ న్యూస్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయడంలో కృషిచేసిన ఎమ్మెల్యే ను వివిధ గ్రామాల కు చెందిన ప్రజలు కలిసి సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం జైనథ్ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి శాలువతో సత్కరించారు.

## తహశీల్దార్ ముట్టడిని విజయవంతం చేయాలి..

భువనగిరి : అమృత్ తెలంగాణ: వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6000 చేయూత పెన్షన్ దారులకు రూ.4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని, కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు రూ.15వేల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎంఆర్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ హెచ్చరించారు.

## పేదలకు గొడుగుల పంపిణి చేసిన కంది శ్రీనివాస రెడ్డి తండ్రి కంది కిష్టా రెడ్డి



గోడులను పంపిణీ చేస్తున్న కంది కృష్ణ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సామజిక సేవలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా పాలు పంచుకుంటున్నారు. తమకు తోచిన రీతిలో సహాయం చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు. వర్షాకాలం నేపథ్యం లో శనివారం ఆదిలాబాద్ పట్టణం లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యలయం ఆవరణలో పేదలకు గొడుగులు పంపిణి చేసి తమ ఔదర్యాన్ని చాటు కున్నారు. మున్ముందు కూడా ఇదే రకమైన సేవలను కొనసాగిస్తామన్నారు..

# ఓటర్ జాబితా పై సందేహాలు....

ఓటర్ జాబితాలో ఉన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి సిపిఎం కార్యదర్శి దుర్గం నూతన కుమార్, డిమాండ్.....




చక్పల్లి గ్రామస్తులతో సిపిఎం నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని చక్పల్లి లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా అంశంపై చర్చించేందుకు నిర్మల్ జిల్లా సీపీఎం కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, డాకూర్ తిరుపతితో కలిసి నర్సాపూర్ మండలం, చాక్పల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామ యువకులతో మాట్లాడిన నూతన్ కుమార్, ఓటర్ల జాబితాలో తలెత్తుతున్న సమస్యలు, దాని వల్ల యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్ల జాబితాలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాల్సిన అవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం, జాబితాను సరిచూసుకోవడం పౌరుల బాధ్యత అని ఆయన అన్నారు. ఈ పర్యటనలో సామాజికవేత్తలు జాదవ్ మోతిలాల్ పటేల్, సయ్యద్ కలీం, గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సమస్యపై త్వరలోనే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించే అర్హత బిజెపికి లేదు....

. సీనియర్ నాయకులని చూడకుండా అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదు......



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా బాసర సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో బాసర లో మన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, అతి భారీ వర్షాల వలన నష్టపోయిన దెబ్బతిన్న పంటలను గత నాలుగు రోజుల క్రితం పరిశీలించడానికి రావడం జరిగింది వారితోపాటు మన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీ విట్టల్ రెడ్డి, మంత్రితో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది అభివృద్ధి పనులను ఓర్వలేని కొందరు బిజెపి కార్యకర్తలు విలేకరుల సమావేశం పెట్టి కాంగ్రెస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలుగా మాట్లాడుతూ అభివృద్ధి పనులను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకుల ఆగడాలను సహించబోమని . మా నాయకులు ఏం చేశారన్నది ప్రజలకు తెలుసు. నిర్మల్ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కృషి ఎనలేనిది అని నిర్మల్ జిల్లాలో మొత్తం 300 పైన దేవాలయాలు మంత్రి హయాంలో కావటం జరిగింది మన ముధోల్ నియోజకవర్గం లో 100 దేవాలయాలకు పైగా నిర్మించుకున్నాం. మా నాయకులు మంజూరు చేసిన వాటికి ఇప్పుడు వెళ్లి మీరు కొబ్బరికాయలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు ఇది ప్రజలందరికీ తెలుసు. మీరు ఎలక్షన్లో గెలవడానికి ఇచ్చిన 21 హామీల మేనిఫెస్టో మీకు గుర్తుందా. కుబీర్ మండలంలో పల్సి, ని మండలం చేస్తా అని బాండ్ పేపర్ మీద సంతకం పెట్టారు ఆ విషయం అప్పుడే మర్చిపోయారా, ముదోల్ని మార్కెట్ యార్డ్ ని చేస్తానన్నారు అది గుర్తుందా మీరు ఇచ్చిన ఇరవై ఒక్క హామీల మేనిఫెస్టో ముధోల్ నియోజకవర్గం ప్రజలందరికీ గుర్తుందని బాసర అమ్మవారి దేవాలయం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, కలవడం జరిగింది సుమారు 160 కోట్ల రూపాయలతో ఇప్పుడు వస్తున్న పుష్కరాల పనులు కూడా కలుపుకొని దేవాలయాభివృద్ధి పనుల యొక్క మాస్టర్ ప్లాన్ కూడా ప్రిపేర్ అయిందని,త్వరలోనే దానిపై ప్రభుత్వం ప్రకటిస్తుందని. ఏమైనా అంటే పార్టీ మారారు అని అంటున్నారు మీరు ఎలా అయితే మీ కార్యకర్తల ఇష్టం కోసం పార్టీ మారారు అలాగే మా నాయకుడు కూడా మా కార్యకర్తల అభిష్టం కొరకే పార్టీ మారారు మేం పార్టీ మారిన ఎప్పుడు ప్రజల మధ్యలోనే ఉన్నారు. మీలాగా వాళ్లకు ఫ్యాక్టరీలు వేరే బిజినెస్ లు కూడా ఏమీ లేవు. వ్యక్తిగతంగా విమర్శించడం మానుకొని అభివృద్ధి పైన దృష్టి పెట్టండి. కేంద్రంలో మీ మంత్రులు ఉన్నారు ప్రసాద్ అనే పథకం ద్వారా శ్రీ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయానికి నిధులు ఎందుకు తేలేకపోతున్నారు. కేంద్ర విశ్వవిద్యాలయం కోసం గతంలో మా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఉన్నప్పుడే స్థల పరిశీలన చేయడం జరిగింది. ఇప్పటివరకు దానిపై ఊసే లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత భారీగా వరదలు వచ్చినా కనీసం ప్రధానమంత్రి ఇటు వైపు మొఖం కూడా చూడలేదు. అదే బిజెపి పాలిత రాష్ట్రాలలో వెళ్లి వెంటనే నిధులు మంజూరు చేశారు వరద సాయం కింద ఎందుకు తెలంగాణ రైతాంగం అంటే ఇంత చిన్నచూపు ఇక్కడ 8మంది ఎంపీలను గెలిపించినందుక. వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధి పైన దృష్టి పెట్టండి. ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీని గానీ మా నాయకులు గాని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులను హెచ్చరిస్తున్నారు .....

# వాగులో చిక్కుకున్న కూలీలు

అశ్వారావుపేట అమృత్ తెలంగాణ: వ్యవసాయ పనులకు వెళ్ళిన ఆరుగురిలో నలుగురు వాగులో చిక్కుకొని ఇరువురు ఒడ్డుకు చేరుకోగా ఇరువురు గల్లంతు అయ్యారు. స్థానికులు కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడి గుండ్ల పంచాయితీ గోపన్నగూడెం - కావడిగుండ్ల మధ్య వాగు లో గుబ్బల మంగమ్మ వాగు వంతెన దిగువ భాగం లో శనివారం పత్తి సాగులో పనిచేస్తుండగా ఉధృతంగా వచ్చిన వరదలో నలుగురు మహిళా కూలీలు కొట్టుకు పోయారు. ఇందులో ఇరువురు ఒడ్డుకు చేరుకోగా ఇరువురు గల్లంతు అయ్యారు. ఆంధ్రప్రదేశ్,జీలుగుమిల్లి పూచిక పాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ,పచ్చితల వరలక్ష్మి మరో నలుగురితో కలిసి మొత్తం ఆరుగురు తెలంగాణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కావడి గుండ్ల పంచాయితీ చెన్నాపురం కూలి పనులకు వచ్చి తిరిగి వెళుతుండగా ఘటన చోటుచేసుకుంది. మొత్తం నలుగురు కొట్టుకు పోగా క్షేమంగా ఇద్దరు బయటపడ్డారు. గల్లంతయిన చెన్నమ్మ, వరలక్ష్మి ఆచూకీ కోసం ఆంధ్రప్రదేశ్ జీలుగుమిల్లి,తెలంగాణ అశ్వారావుపేట పోలీస్ లు గాలింపు చర్యలు చేపట్టినట్లు అశ్వారావుపేట ఎస్.హెచ్.ఓ యయాతి రాజు తెలిపారు.

# సేవా పక్షం కార్యశాల

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల నాయకులు...




సేవపక్ష కార్యక్రమంలో బిజెపి నాయకుల మంతనాలు



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో జరిగిన సేవా పక్షం కార్యాశాల లో మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్లి మాట్లాడుతూ ఈ నెల 17 న ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు., సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతీ పోలింగ్ బూత్ కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ దేశాలకు భారత్ ను ఆదర్శంగా నిలిపిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేందర్, ప్రధాన కార్యదర్శి మహిపాల్,మండల జిల్లా నాయకులు అర్జున్ సింగ్,చందు గౌడ్, దత్తురాం,ప్రవీణ్ పటేల్, సాయన్న, నరేష్,గంగాధర్, హన్మాండ్లు, విజయ్, నారాయణ, ప్రవీణ్, చరణ్, సంతోష్, రాకేష్,, గణేష్ సీనియర్ లు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ పుట్టినరోజు వేడుకలు.






అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 13: టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి గౌరవ సలహాదారులు దాసం కిషన్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ,క్యాషియర్ మక్సూద్,జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి,పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్,ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా,ఏసవిని గణేష్ ఎండి అభిద్,ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్,అమ్ముల ప్రవీణ్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల దంపతులు నేటి యువతకు ఆదర్శం




ఆలేర్ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరివిముక్తి కోసంపెద్ద ఎత్తున పోరాటాలు సాగించిన ఆరుట్ల కమలాదేవి,రామచంద్రారెడ్డి దంపతులు నేటి యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని శనివారంమండలంలోని కొలనుపాక గ్రామంలోని ఆరుట్ల దంపతుల స్థూపాలకు పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో విరోచితంగాపోరాడి ఎంతోమంది పేదలకు భూమిపంపిణీ చేసిన ఘనత ఆరుట్ల దంపతులకె దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పున్నబోయినరవి,నాయకులు పోతు ప్రవీణ్,ఆంజనేయులు,గ్యార బిక్షపతి, మల్లయ్య, రాములు,మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య,రాజయ్య నరసింహులు పాల్గొన్నారు.

# యూరియాపై అవసర రాద్ధాంతం వద్దు

రైతులు విపక్షాల మాటలు నమ్మొద్దు

నెలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అడ్డి భోజ రెడ్డి డి సి సి బి చైర్మన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ః యూరియాపై అవసర రాద్ధాంతం చేయొద్దని, రైతులు విపక్షాల మాటలు నమ్మి ఆందోళన చెందొద్దని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో యూరియా కొరత లేదని, విపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. యూరియా కొరత ఒక్క తెలంగాణలోనే లేదని కేంద్ర ప్రభుత్వ అసమర్ధత వల్ల దాదాపు 18 రాష్ట్రాల్లో రైతులు యూరియా కోసం కష్టాలు పడాల్సి వస్తోందని ఆయన అన్నారు. తాజాగా తెలంగాణకు 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఎనిమిది రోజుల్లో మరో 27వేల మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. దీంతో రైతులు యూరియా కోసం తిప్పలు పడే అవస్థ ఉండదన్నారు. కలెక్టరేట్ భవనం కూలిన ఘటనను బీఆర్ఎస్ రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధిని పూర్తిగా నాశనం చేసిందే ఆ పార్టీ అన్నారు. కమీషన్ల కోసం బిల్లులు ఆపడం వల్లే నూతన కలెక్టరేట్ పూర్తి కాలేదనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గుత్తేదారుకు 12 కోట్ల బిల్లుల చెల్లింపు పూర్తయిందన్నారు. భవనం కూలిన ఘటనపై మంత్రి జూపల్లి సమీక్షలో ఆరా తీసి..నూతన భవనం గురించి వాకబు చేశారని, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హితవు పలికారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన సాగిస్తున్న ప్రభుత్వం పై బీఆర్ ఎస్ బీజేపీ కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లను బీజేపీ తమవిగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర విమర్శలు చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు

మాజీ మున్సిపల్ చైర్మన్ బాదం గంగన్న, మునిగెల నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి,ఎండి రఫీక్, ఎమ్ ఏ షకీల్, అశోక్, రామ్ రెడ్డి, డేరా కృష్ణారెడ్డి ,దొగ్గలి రాజేశ్వర్, ఖిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకుల చేరికలు

రేవంత్ ప్రజాపాలన చూసే కాంగ్రెస్ లోకీ........

కుస్లి బిజెపి సీనియర్ నాయకులు........

బిజెపి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్లోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగే అవకాశం.....



డిసిసి అధ్యక్షుడి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకుల చేరికలు

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి బిజెపి బీఆర్ఎస్ పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, అన్నారు. నర్సాపూర్ (జి) మండలం కుస్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు నర్వాడి గణేష్ పటేల్, ఆధ్వర్యంలో బిజెపి నుండి 50 మంది నాయకులు శుక్రవారం కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను ప్రభుత్వం అమలు చేయనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, ఉమా మహేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ కుస్లీ మాజీ ఎంపీటీసీ భోజన్న, సాయిబాబా పాల్గొన్నారు.

# చేతికి వచ్చిన పంటలు అడవి పందుల పాలు

నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట ధ్వంసం చేసిన అడవి పందులు..

ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నా రైతు కొంద్రు రమేష్ .......



నాలుగు ఎకరాల్లో నష్టపోయిన మొక్కజొన్న పంటను చూపిస్తున్న రైతు కొంద్రు రమేష్,



అడవి పందులు పూర్తిగా ధ్వంసం చేసిన మొక్కజొన్న పంట

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని 617 సర్వేనెంబర్ లో గల నాలుగు ఎకరాల భూమిలో మండల కేంద్రానికి చెందిన కొంద్ర రమేష్, మొక్కజొన్న పంట సాగు చేశాడు గురువారం రాత్రి అడవి పందులు మొక్కజొన్న పంటను నాలుగు ఎకరాలలో పూర్తిగా ధ్వంసం చేశాయి. ఇదే విషయమై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాయ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లగా నష్టపోయిన పంట మండల విస్తరణ అధికారి ఎఫ్బి ఓ పరిశీలించి నివేదిక ఫారెస్ట్ ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి బ్యాంక్ వాటర్ పెరగడంతో చుట్టూ ఆనుకొని ఉన్న పంట భూములకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు

ఫారెస్ట్ అధికారులు స్పందించి పందులను షూటింగ్ ఆర్డర్ తో చంపించాలని మండల ప్రజలు కోరుతున్నారు లేదంటే వేసిన పంటలు పూర్తిగా ధ్వంసం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు


# రెండో రోజుకు చేరిన ఆశ్రమ దినసరి కార్మికుల సమ్మె

అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ: ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, కార్మిక సంఘాల జేఏసీ ని చర్చలకు పిలిచి సమ్మె విరమణకు ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. శనివారం అనంతారం ఆశ్రమ పాఠశాల ఎదుట దినసరి కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. సమ్మె రెండవ రోజు దినసరి కార్మికులు చెవిలో పువ్వు చేతిలో చిప్ప తో తమ నిరసన తెలియజేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ.. హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులుగా పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి దశలవారీగా అనేక ఆందోళనలు పోరాటాలు ఫలితం గానే నేడు రూ.26 వేలు పొందుతున్నారని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక కష్టజీవులు సమస్యలు పరిష్కరిస్తామని ధర్నాలు చేసే పని ఉండదని ఎన్నికల వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు కార్మికుల వేతనాలు పెంచక పోగా సగం పైగా తగ్గించడమేనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విధానమని ప్రశ్నించారు.

# డాక్టర్ సాప పండరికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం.....

**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని....**

**ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించిన ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ జిల్లా చైర్మన్ వాడెక్కర్ లక్ష్మణ్....**



ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ సఫా పండరి,ని ఘనంగా సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, ఉపాధ్యాయ బృందం




ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని... నిర్మల్ జిల్లా భైంసా సెప్టెంబర్ 13 అమృత్ తెలంగాణ భైంసా పట్టణం లోని శ్రీ ఫంక్షన్ హాల్ నందు""""ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో"""" నిర్మల్ జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల యందు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి, విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించడంలో, సమాజ అభివృద్ధిలో చూపిన అంకితభావం, కృషి, నిబద్ధతకు గుర్తింపుగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, మాట్లాడుతూ, అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని, అజ్ఞానమనే చీకటిని తొలగించి, విజ్ఞానమని వెలుగును పంచే ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత 20 సంవత్సరాలుగా పలు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో, కళాశాలలో తెలుగు బోధిస్తున్న డాక్టర్ సాప పండరి,ని శాలువాతో సన్మానించి మేమంటో అందించారు. కార్యక్రమంలో భాగంగా ఆనందిత ఫౌండేషన్ నిర్మల్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, భైంసా మండల విద్యాధికారి సుభాష్, ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్తక్, టీచర్, లయన్స్ క్లబ్ భైంసా ప్రెసిడెంట్ కదం మోహన్ పటేల్, సీనియర్ తెలుగు పండితులు పుండలిక్, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ రవీనా మేడం, సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సిలార్ గంగాధర్, గంధం సాయినాథ్, పుండలిక్, విశ్రాంత ఉపాధ్యాయులు రాచేవాడ్ గంగ ప్రసాద్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## శత్రుత్వాలను తొలగించుకోవడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుంది

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: ఇరువురి మధ్య ఉన్న శత్రుత్వాలను తొలగించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి నీరజ అన్నారు. సిరిసిల్లలోని న్యాయస్థానం ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ .. రాజీమార్గమే రాజా మార్గమని, ఏళ్ల నుంచి న్యాయస్థానంలోని ఉన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఇరువురికి ఉందని న్యాయస్థానాల్లో ఉన్న కేసుల వల్ల కక్షిదారులు ఆర్థికంగా నష్టపోతారని అంతేకాకుండా ఇరువురి మధ్య పగద్వేషాలు పెరిగిపోతాయని అందరూ కలిసి ఉండడానికే లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు.

**ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల పంపిణీ ......**

**కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్.....**



ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం



ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్




ఉత్తమ ఉపాధ్యాయులతో మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్


నిర్మల్ జిల్లా భైంసా, సెప్టెంబర్ 13, అమృత్ తెలంగాణ ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 'ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్-2025' కార్యక్రమం భైంసాలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి ఎంపికైన 80 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. విద్యారంగంలో ఉపాధ్యాయులు అందించిన అమూల్యమైన సేవలను గుర్తించి, వారిని సన్మానించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ ప్రధాన అతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా ప్రారంభించి భారత రాష్ట్రపతిగా ఎదిగారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమైనది. ఆనందిత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను సమానంగా గౌరవిస్తుంది," అని పేర్కొన్నారు. ఫౌండేషన్ స్థాపన నుండి విద్యార్థులు మరియు యువత కోసంఉచిత మోటివేషనల్ సెషన్లు, రక్తదాన శిబిరాలు,పాలిటెక్నిక్, టిఎస్ఆర్జెసి వంటి కోర్సులకు ఉచిత కోచింగ్‌ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనందరావు పటేల్, సిద్ధంవర్ వివేకానంద ఆత్మ చైర్మన్ భైంసా,లయన్స్ ప్రెసిడెంట్ కదం మోహన్ రావు పటేల్, ఎ. సుభాష్ Meo భైంసా, బి వి రామనారావు PRTU,, ఎస్‌టియు శ్రీనివాస్, తపస్ రాజేశ్వర్ ఆర్, లక్ష్మణ్ జాదే, పుండలిక్ గుండరావు, రచేవాడ్ గంగాప్రసాద్, అనీల్ దుగ్గే, ప్రకాశ్ పార్వజీ, ముస్తాక్, రవీనా, వీణ తదితరులు పాల్గొన్నారు. అతిథులు ఆనందిత ఫౌండేషన్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాలను శ్లాఘించారు. కార్యక్రమంలో వినోద భాగంగా ప్రముఖ సింగర్ తోట లక్ష్మణ్ ఆటలు, పాటలతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు యోగేష్ మాస్టర్ యొక్క అద్భుతమైన క్లాసికల్ డాన్స్ ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఆనందిత ఫౌండేషన్ నిర్వాహకులు వాడేకర్ లక్ష్మణ్ ఉపాధ్యాయుల సేవలను సమాజానికి చాటిచెప్పి, యువతలో విద్యాసక్తిని పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయులకు మరింత ప్రేరణ కలిగించి, విద్యారంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితీయార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com